క్లుప్తంగా

డాక్టరేట్ గ్రహీతకు సన్మానం



అశోక్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

పెగడపల్లి: మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన బొల్లం అశోక్ అనే యువకుడు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పూర్తిచేసి డాక్టరేట్ పట్టా పొందాడు. ఈ మేరకు బుధవారం గ్రామంలో స్థానిక మాల సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో అశోక్‌ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన అశోక్ పట్టుదలతో ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. అతన్ని ఆదర్శంగా తీసుకుని వత చదువులో రాణించాలన్నారు. సర్పంచ్ ముద్దం అంజమ్మ, మల్లేశం, మాలసంఘం సభ్యులు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్య సమాజం



గ్రామస్తులతో ఉపాధ్యాయుడు కిషన్

మల్లాపూర్: ప్రతి రోజూ సైక్లింగ్‌తో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని రాష్ట్రపతి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వాల్గొట్ కిషన్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ నుంచి సైకిల్‌పై మండలంలోని కొత్తదాంరాజుపల్లికి చేరుకున్నారు. సైకిల్ తొక్కడం వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. షుగర్, రక్తపోటు, ఊబకాయాన్ని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో రాజేశం, రాజరెడ్డి, లింగన్న, చిన్నరాజన్న, సాయన్న, రాజలింగం, గంగారెడ్డి, తుక్కన్న తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు



కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్

కోరుట్ల రూరల్: మండలంలోని సర్వరాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ బిట్కు లక్పతిపై గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంటుగా విధులు నిర్వహిస్తున్న బిట్కు లక్పతి ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాడు. దీంతో బిట్కు లక్పతిని విధుల నుంచి తప్పించాలని పలువురు గ్రామస్తులు బుధవారం ఎంపీడీవో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

మేడిపల్లి: గుండెపోటుతో మరణించిన కాంగ్రెస్ నాయకుడు జంగంపల్లి విజయ్ అంత్యక్రియలు బుధవారం ముగిశాయి. మండల వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల ప్రముఖులు అంతిమయాత్ర లో పాల్గొన్నారు. నాయకులు ఆది శ్రీనివాస్, గోలి మోహన్, ఏనుగు మనోహర్ రెడ్డి, కొమొరెడ్డి ఆజాద్, నాగం కుమార్, చెదలు సత్యనారాయణ, కారండ్ల మధుకర్, తొగరి లక్ష్మిపతి తదితరులు అంత్యక్రియలకు హాజరై నివాళి అర్పించారు.

మరోసారి మన్నెగూడెం మండల ప్రస్తావన

మేడిపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కథలాపూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కేటీఆర్ తన ప్రసంగంలో మన్నెగూడెం మండలం గురించి ప్రస్తావించారు. చల్మెడను గెలిపిస్తే వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మేడిపల్లి మాజీ జెడ్పీటీసీ కుందారపు జలందర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సభలో స్వయంగా కేటీఆర్ నోట మండల ప్రస్తావన రావడంతో మండల వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది.

బెల్లం పానకం పట్టివేత

రాయికల్: మండలంలోని ధర్మాజీపేట-వీరాపూర్ గ్రామ శివారులో అక్రమంగా బెల్లం పానకాన్ని తరలిస్తున్న వ్యక్తిని బుధవారం రాయికల్-1 మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం అధికారులు పట్టుకున్నారు. వీరిని చూసి వ్యక్తి పరారైనట్లు అధికారులు తెలిపారు. కాగా, పట్టుకున్న బెల్లం పానకాన్ని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాలు

- ఆసరా పింఛన్, రైతుబంధు పెంచుతాం
- జిల్లాకేంద్రంలో అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ ఏర్పాటుకు కృషి
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



సారంగాపూర్: కోనాపూర్‌లో మహిళలతో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: జిల్లాకేంద్రమైన జగిత్యాలలో అండర్ డ్రెయినేజీ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ తెలిపారు. యూజీడీకి ఇటీవల మంత్రి కేటీఆర్ కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. బుధవారం బల్దియాలోని 14, 15, 16 వార్డుల్లో కార్నర్‌మీటింగ్‌లో మాట్లాడారు. జగిత్యాల మున్సిపాలిటీని రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి చేశానని, ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు రూ.25 కోట్లు, మహిళా డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్లు, ఓపెన్‌జిమ్‌లు, రన్నింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటలేనని, ఆ పార్టీకి అవకాశం ఇస్తే నాశనమేనన్నారు.

పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరిక

బీఆర్ఎస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. 24వ వార్డు బీజేపీ కౌన్సిలర్ గుర్రం రాముతోపాటు వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ నాయకులు గట్టు సతీశ్, సురేశ్, ఆనంద రావు, పవన్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సంజయ్‌కుమార్ కూతురు హార్దిక కోరారు. కౌన్సిలర్లు పద్మ, పవన్ తదితరులతో కలిసి పట్టణంలో ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా తన తండ్రి పట్టణానికి అనేక నిధులు తెచ్చారని తెలిపారు. మరోసారి ఆశీర్వదించాలని కోరారు.

హామీలన్నీ నెరవేరుస్తాం..

సారంగాపూర్:బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని, రైతుబంధు, ఆసరా పింఛన్ మొత్తాన్ని పెంచి తీరుతామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని అర్పల్లి, లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్‌తండా, కోనాపూర్, పెంబట్ల, రంగపేట, లచ్చక్కపేట, నాగునూర్, రంగపేట, ఒడ్డెరకాలని, పోచంపేట గ్రామాల్లో ప్రచారం చేశారు.సిలిండర్‌ను కేవలం రూ.400కే అందిస్తామన్నారు. ఎంపీపీ కోల జమున, వైస్ఎంపీపీ సొల్లు సురేందర్, పార్టీ మండల అధ్యక్షుడు గుర్రాల రాజేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జగిత్యాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కూతురు హార్దిక

కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు: జెడ్పీచైర్‌పర్సన్ వసంత

రాయికల్: సీఎం కేసీఆర్‌తోనే సంక్షేమ పథకాలు అందుతాయని జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. బుధవారం రాయికల్ మండలం ఇటిక్యాలలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. సంజయ్ సతీమణితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్ అశ్విని, సర్పంచ్ సామల్ల లావణ్య, నాయకులు స్వామిరెడ్డి, రాజేందర్, నారాయణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, లత, లక్ష్మీ, రవి, వేణు, కొండయ్య, రుక్కు, శేఖర్ పాల్గొన్నారు.



బీడీ కార్మికులను ఓట్లు అభ్యర్థిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్లే సతీమణి

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

- ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం
- బీఆర్ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్‌కుమార్



సంజయ్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

మెట్‌పల్లిరూరల్: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం మెట్‌పల్లి మండలం జగ్గసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమీదితండా, ఏఎస్ఆర్‌తండా, రంగారావుపేట, కేసీఆర్ తండా, మెట్లచిట్టాపూర్, విట్టంపేట గ్రామాల్లో ఆయన తనయుడు, బీఆర్ఎస్ కోరుట్ల అభ్యర్థి సంజయ్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంజయ్ అన్నారు. ఎంపీపీ సాయిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు అండగా నిలవండి..

మెట్‌పల్లి: అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌కే ప్రజలు అండగా ఉండాలని సంజయ్ తల్లి సరోజ కోరారు. పట్టణంలోని 1, 2వార్డుల్లో బుధవారం ఇంటింటా ప్రచారం చేశారు. మరింత అభివృద్ధికి తన కుమారుడిని గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, నాయకులు పాల్గొన్నారు.

బీడీలు చుడుతూ.. కూరగాయలు కోస్తూ

కోరుట్ల: సంజయ్ సతీమణి దీప్తి బీడీలు చుడుతూ.. కూరగాయలు కోస్తూ ప్రచారం చేశారు. కోరుట్లలోని 25వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్యతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు. వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం, ఆడెపు కమల, బలిజ పద్మ, యాటం పద్మ, బీఆర్ఎస్ నాయకులు గంద్ర శిల్ప, రెంజర్ల కల్యాణి ఉన్నారు. సంజయ్ సోదరి సమత 19వ వార్డులో ప్రచారం నిర్వహించారు. తన సోదరుడికి మద్దతుగా నిలవాలని కోరారు. నాయకులు అన్వర్, మోసిన్ ఉన్నారు.



బీడీలు కార్మికులతో సంజయ్ సతీమణి దీప్తి

తమ్ముడి కోసం అక్క ప్రచారం

ఇబ్రహీంపట్నం: తన తమ్ముడిని భారీ మెజార్టీతో గెలిపించాలని సంజయ్ సోదరి సమత ఇంటింటా ప్రచారం చేశారు. అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ కమటం భారతి, సర్పంచు బాయి శ్యామల, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు పొనకంటి వెంకటి పాల్గొన్నారు.

విషప్రచారం నమ్మవద్దు..

మల్లాపూర్: బీఆర్ఎస్‌పై విపక్షాల విషప్రచారాన్ని నమ్మవద్దని సంజయ్‌కుమార్ ప్రజలను కోరారు. మండలంలోని చిట్టాపూర్‌కు చెందిన మేర సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. అన్నిరంగాల్లో అద్భుత పురోగతి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ప్యాక్స్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మైస లక్ష్మీ, రైతుబంధు కమిటీ కన్వీనర్ నూతుల లక్ష్మీనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

సంజయ్‌ను అశీర్వదించండి

తన కుమారుడిని గెలిపించాలని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కోరారు. మండలంలోని రాఘవపేటకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేస్తూ అధికారంలోకి రావాలని చూస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎండీ.అమిన్, నాయకులు ఆదిరెడ్డి, నర్సయ్య, ఎర్రన్న, రవి,రాజన్న పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో నిరుపేదలకు లబ్ధి

జగిత్యాలరూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలతో నిరుపేదలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం జగిత్యాల రూరల్ మండలం అనంతారం, గుట్రాజ్‌పల్లి, తుర్కకాశీనగర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గ్యారెంట్ పథకాలు నిరుపేదల్లో వెలుగులు నింపుతాయన్నారు.

జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యుల ప్రచారం

సారంగాపూర్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటు వేయాలని ఆయన కుటుంబ సభ్యులు బుధవారం మండలంలోని పోతారంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందని, ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు.



అనంతారంలో ప్రచారం చేస్తున్న జీవన్‌రెడ్డి

మా ఇంటి ఓట్లన్నీ కారుకే..



మల్లాపూర్: 'మా ఇంటి ఓట్లన్నీ కారు గుర్తుకే వేస్తాం.. వేరే పార్టీల వారు వచ్చి మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దు..' అని మల్లాపూర్ మండలంలోని సంగెం-శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి గేట్‌కు ఇలా పేపర్ రాసి అతికించడం చర్చనీయంగా మారింది. పార్టీల అభ్యర్థులు, నాయకులు వచ్చి తమ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టొద్దనే ఇలా ఏర్పాటు చేసినట్లు ఇంటి యజమాని జంగం శేఖర్ తెలిపారు.

పరిశీలకులకు అందుబాటులో ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రభు

ఇబ్రహీంపట్నం: ఎన్నికల కేంద్ర, రాష్ట్ర పరిశీలకులు గ్రామాలకు వస్తే పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో ప్రభు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో గోడల మీద రాతలు రాస్తే గ్రామపంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకుని దానికి తగిన రుసుము వసూలు చేయాలని సూచించారు. ఫ్లెక్సీలు కడితే తప్పని సరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్ కేంద్రాల్లో కరెంట్, ఫ్యాన్లు, వాష్‌రూంలు, తాగునీరు, ర్యాంప్‌లు, ఉన్నాయా, లేదా పరిశీలించుకుని, లేకుంటే వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇబ్రహీంపట్నంలో మహిళా పోలింగ్ కేంద్రం, కొమటి కొండాపూర్‌లో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వీటిలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీవో కృపాకర్, పీఆర్ఏఈ అరుణ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గంను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాళ్లబండి రాజమౌళి, ఉపాధ్యక్షుడిగా శ్రీహరి, కోశాధికారిగా కత్తురోజు వెంకటస్వామిని ఎన్నుకున్నారు.

చిత్ర కథ: అధ్వానంగా రాష్ట్ర రహదారి



బుగ్గారం: జగిత్యాల జిల్లా ధర్మపురి నుంచి వయా కలమడుగు మీదుగా మంచిర్యాల జిల్లా జన్నారం వరకు గల రాష్ట్ర రహదారిపై పలుచోట్ల పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. సుమారు 34 కిలోమీటర్లు ఉన్న ఈ రహదారితో జగిత్యాల- ఆదిలాబాద్ జిల్లాల్లోని పలు గ్రామాలకు అనుసంధానం ఏర్పడింది. నిత్యం వందలాది ప్రయాణికుల వాహనాలు, సరుకుల రవాణాతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. ప్రస్తుతం అనేక చోట్ల పెద్ద పెద్ద గుంతలు పడడంతో ఎన్నో మార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్నా పట్టించుకున్న నాథుడే లేడు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలి

మెట్‌పల్లి: పట్టణంలోని పలు కాలనీలకు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేశ్ కోరారు. ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్లు ఇచ్చినప్పటికీ నీటిని మాత్రం సరఫరా చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు

కథలాపూర్: మండలంలోని దుంపేట గ్రామానికి చెందిన సైదు గంగనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, బాధిత కుటుంబానికి జగిత్యాల జిల్లా సహాయక బృందం సభ్యులు బుధవారం నిత్యావసర సరుకులు అందించారు. 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, వెయ్యి రుపాయలు అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బృందం ప్రతినిధులు తీగల నరేశ్, రవి, మనోజ్, గంగనర్సయ్య, ప్రేమ్ కుమార్, రణధీర్, అఖిల్ పాల్గొన్నారు.

మాతృ సంస్కృతి సేవా సమితికి విరాళం

కోరుట్ల: కోరుట్లలోని అనాథ పిల్లల కోసం ఆశ్రమం నిర్వహిస్తున్న మాతృ సంస్కృతి సేవా సమితి సంస్థకు కోరుట్లకు చెందిన బోగ నారాయణ స్మారకార్థం ఆయన సతీమణి బోగ సరోజ రూ. 10 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో మాతృసంస్కృతి సేవా సమితి ప్రతినిధులు కిషోర్, రంజిత్ పాల్గొన్నారు.

ఘనంగా బీర్సాముండా జయంతి



నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు

కోరుట్ల: బ్రిటిష్ హయాంలో ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన బీర్సాముండా జయంతి వేడుకలు బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీర్సా ముండా ఆదివాసీలకు చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి మాడవేని సునీల్, నాయకులు మామడిపల్లి పవన్, మామిడిపల్లి సంజీవ్, అభిరామ్, శివ, పవన్, మణి తదితరులు పాల్గొన్నారు.

చిత్ర కథ: ధాన్యం.. కోతులపాలు..



మెట్‌పల్లిరూరల్: రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కోతులపాలవుతోంది. చేతికొచ్చిన ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలించారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం కుప్పలపై కోతులు విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఫలితంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు.కోతుల బెడదతో ఆరబోసిన ధాన్యం వద్దే ఉండాల్సి వస్తోందని, త్వరగా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్: కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ అన్నారు. మండలంలోని అల్లీపూర్ సహకార సంఘం పరిధిలోని శ్రీరాంనగర్, సింగరావుపేట గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేడ్-ఏ రకం 2203, గ్రేడ్-బీ రకం రూ.2103 మద్దతు ధర ప్రకటించిందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం దళారులకు విక్రయించొద్దన్నారు. కార్యక్రమంలో సీఈవో ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఐకేపీ(సెర్ప్) సీసీ రాజు అన్నారు. బుధవారం మల్లాపూర్ మండలంలోని వెంకట్రావ్‌పేటలో కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి తేమశాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నిర్వాహకులు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు కల్పించాలని, తేమశాతం పరిశీలన, రికార్డుల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సమాఖ్య సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



అల్లీపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న సత్యనారాయణ

పట్టుదలతో విజయం సాధ్యం

జగిత్యాల: పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చని కేజీఆర్ హైస్కూల్ డైరెక్టర్ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం టాటా బిల్డింగ్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్లు భవిష్యత్‌లో టాటా కంపెనీల్లో రిజర్వేషన్లకు పనిచేస్తాయని, దీనిలో ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.